కవిత సస్పెన్షన్‌ను స్వాగతిస్తున్నాం



కూకట్‌పల్లి: బీఆర్‌ఎస్ పార్టీపై కవిత ఆరోపణలకు చర్యలు తీసుకుంటూ పార్టీ అధినేత కేసీఆర్ కవితను పార్టీ నుంచి సస్పెండ్ చేసిన నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఎమ్మెల్యే కృష్ణారావు అన్నారు. క్రమశిక్షణ తప్పి ఎవరైనా పార్టీపై ఇటువంటి ఆరోపణలు చేస్తే కన్న కూతురని కూడా చూడకుండా చర్యలు తీసుకోవటం అది కేసీఆర్‌కే చెల్లుతుందన్నారు. ఈ నిర్ణయం వల్ల పార్టీలో కార్యకర్తలకు ఇంకా బలం ఇచ్చినట్టిందన్నారు. కాళేశరం ప్రాజెక్టు వల్ల ప్రజల జీవన గతి మారిందన్నారు. కాంగ్రెస్ కుట్రలను ప్రజలు నమ్మరని అన్నారు.

చెక్కుల పంపిణీ

కూకట్‌పల్లి/కేపీహెచ్‌బీకాలనీ: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని పలు డివిజన్‌ల కార్పొరేటర్లతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కేపీహెచ్‌బీ, బాలానగర్ మండల కార్యాలయంలో ఎమ్మార్వోలతో కలిసి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేపీహెచ్‌బీ తహసీల్దార్ కార్యాలయంలో 61 చెక్కులను, బాలానగర్ కార్యాలయంలో 90 చెక్కులను అందజేసినట్లు తెలిపారు.

ఆభరణాలు చోరి చేసిన నిందితుడి రిమాండ్

మోతీనగర్: దొంగతనం కేసులో నిందితుడిని అరెస్టు చేసి బంగారు, వెండి వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన అల్లాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంగళవారం జరిగింది. అల్లాపూర్ సీఐ వివరాల ప్రకారం.. ఆగస్టు 31న శివ బస్తీలో నివాసం ఉండే మల్లేష్ కుటుంబ సమేతంగా ఇంటికి తాళం వేసి గణేష్ నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌కు వెళ్లాడు. సెప్టెంబర్ 1న తెల్లవారుజామున ఉదయం ఇంటికి వచ్చి చూడగా.. ఇంటి మెయిన్ డోర్ తాళం పగలగొట్టి బీరువాలో ఉన్న సుమారు 19 తులాల బంగారు ఆభరణాలు, కొన్ని వెండి వస్తువులు, నగదు చోరీ జరిగిందని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. నిందితుడు వదిలిన ఫింగర్ ప్రింట్స్ ఆధారంగా బోరబండలో నివాసం ఉండే పాత నేరస్తుడు షేక్ పర్వీజ్ అలియాస్ మెమొరీ (22)ను పట్టుకొని విచారించారు. నేరం అంగీకరించడంతో ఆభరణాలు స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.



పాపిరెడ్డినగర్‌లో నివాళులర్పించిన వైఎస్సార్ సీపీ అధికార ప్రతినిధి శ్యామల, కారుమూరి వెంకట్‌రెడ్డి, తెట్టెబావి ఆనంద్



భరత్‌నగర్‌లోని పోచమ్మ గ్రౌండ్‌లో నివాళులర్పిస్తున్న దేవిరెడ్డి మనోహర్ రెడ్డి, అభిమానులు

మహానేతకు ఘన నివాళి

- ఘనంగా రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి
- విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించిన నేతలు, అభిమానులు



కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్‌లో నివాళులర్పిస్తున్న టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, సతీష్‌రెడ్డి

కూకట్‌పల్లి (జోన్ బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో మంగళవారం ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 16వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు ఆయా ప్రాంతాల్లో ఆయన విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలేసి నివాళులర్పించారు. కేపీహెచ్‌బీ రమ్యాగ్రౌండ్స్ వద్ద వైఎస్సార్ సీపీ మేధావుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ ఎస్ రెడ్డి, ప్రతినిధి సుబ్రహ్మణ్యంరెడ్డి, గాలి రెడ్డి, జీఎల్‌ఎన్ రెడ్డి తదితరులు నివాళులర్పించారు. పాపిరెడ్డి నగర్‌లో వైఎస్సార్ సీపీ అధకార ప్రతినిధి శ్యామల నివాళులర్పించారు. వైఎస్సార్ అంటేనే సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని, పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకుసాగాలన్నారు.



నివాళులర్పిస్తున్న ప్రముఖ న్యాయవాది ఎస్‌కే జావిద్ అలీ తదితరులు



కేపీహెచ్‌బీ కాలనీ రమ్యాగ్రౌండ్స్ వద్ద నివాళులర్పిస్తున్న కార్యకర్తలు, అభిమానులు



కేపీహెచ్‌బీకాలనీ టెంపుల్ బస్టాప్‌లో నివాళులర్పిస్తున్న డాక్టర్ దుత్తలూరు బాల



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తదితరులు



బాలాజీనగర్‌లో నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఉండ్రాలయ్యా.. పూజలందుకోవయ్యా!

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

కూకట్‌పల్లి(జోన్‌బృందం): కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. మంగళవారం ఆయా మండపాల్లోని వినాయకులకు ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్‌లు, నాయకులు పూజలు నిర్వహించారు. వివిధ కాలనీల్లో అన్నదానాలు కొనసాగాయి.



కూకట్‌పల్లి అన్నదానంలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్



రెయిన్‌బో విస్టాస్‌లో వినాయకుడి వద్ద ..



సేవాలాల్‌నగర్ వినాయకుడి వద్ద..

నైపుణ్యంతో ఉపాధి పొందాలి

కలెక్టర్ మను చౌదరి



కూకట్‌పల్లి: శిక్షణలో నైపుణ్యం పొంది ఉపాధి పొందాలని కలెక్టర్ మను చౌదరి అన్నారు. మంగళవారం కూకట్‌పల్లి, ఎల్లమ్మబండలోని అక్షయ ఫౌండేషన్ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ వంటి వాటిల్లో శిక్షణను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. శిక్షణ పొందుతున్న మహిళలందరూ స్వయం సహాయక బృందాలుగా ఏర్పడి సంఘాలలో చేరితే మెప్మా ద్వారా ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. అనంతరం బాచుపల్లిలోని జడ్పీ స్కూల్, ఎంపీ స్కూలు పక్కనే పెద్ద బండరాళ్లతో ఉన్న స్థలాన్ని పరిశీలించారు. వాటిని తొలగించి లెవెలింగ్ చేయించడానికి, ప్రహరీ నిర్మించడానికి ఎంత ఖర్చు అవుతుందో అంచనా ప్రతిపాదనలను పంపాలని ఈడబ్ల్యూఐడీ సీఈఈ రామ్‌కుమార్‌ను కలెక్టర్ ఆదేశించారు.

ఏర్పాట్లను పరిశీలించిన సీపీ



మూసాపేట : గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కూకట్‌పల్లిలోని (ఐడీఎల్) రంగధాముని చెరువును సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మంగళవారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. కమిషనరేట్ పరిధిలోని 6 వేల మంది పోలీసులతో పాటు వివిధ జిల్లాల నుంచి 700కు పైగా పోలీసులు వినాయక నిమజ్జన విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. భక్తులు కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట బాలానగర్ జోన్ డీసీపీ సురేష్ కుమార్, కూకట్‌పల్లి ఏసీపీ రవి కిరణ్ పాల్గొన్నారు.



జేఎన్‌టీయూలో జరిగిన కార్యక్రమంలో లెటర్ ఆఫ్ ఇన్‌టెంట్‌ను అందుకున్న జేఎన్‌టీయూ ఉప కులపతి టి. కిషన్ కుమార్ రెడ్డి, పోలీస్ అధికారిణి అభిలాషా బిష్త్ ఐపీఎస్ - బాలానగర్